నృసింహుడి నిత్యకల్యాణం

కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, సెప్టెంబర్ 22 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకల్యాణాన్ని అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

సూర్యదేవాలయంలో ప్రత్యేక పూజలు

శిక్షణ తరగతుల్లో పాల్గొన్న అర్చకులు

అర్వపల్లి, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని తిమ్మాపురంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం మహా సౌరయాగం నిర్వహించి, అన్నదానం చేశారు. అదే విధంగా 200 మంది అర్చకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దనస్వామి, నరేశ్, లక్ష్మీ నరసింహ శాస్త్రి, సాయి శర్మ, వెంకటేశ్వర శాస్త్రి ఉన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ

ముత్యాలమ్మ జాతరలో బోనాలతో మహిళలు

మఠంపల్లి, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని చెన్నాయిపాలెం గ్రామంలో ముత్యాలమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వన భోజనాలు

సామూహిక భోజనాలు చేస్తున్న గ్రామస్తులు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 22 : మండల కేంద్రంలో వనభోజన మహోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ట్రాక్టర్లు, బండ్ల మీద గ్రామశివార్ల లోని చెట్ల కిందికి వెళ్లి సామూహికంగా వంటలు చేసుకొని భోజనాలు చేశారు. అనంతరం వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండాలని పూజలు చేశారు. అనంతరం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా గడిపారు. దీంతో మండల కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమావేశమైన పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 22 : పట్టణంలోని ప్రగతి విద్యాలయంలో 2005-06 ఏడాదిలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనమయ్యారు. రోజంతా ఆనందంగా, సరదాగా గడిపి, అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్‌రెడ్డి, కరస్పాండెంట్ రంగారెడ్డి, ఉపాధ్యాయులు లింగారెడ్డి, రాంరెడ్డి, పుల్లారెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఐద్వా పోరాట ఫలితమే మహిళా చట్టాలు : మల్లు లక్ష్మి

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

మునగాల, సెప్టెంబర్ 22 : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పోరాటాల ఫలితమే నేటి మహిళా హక్కుల చట్టాలు అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని అమర వీరుల స్మారక భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన మండల మహాసభలో ఆమె హాజరై మాట్లాడారు. మహిళల సంరక్షణకు ఐపీసీ 498ఏ సెక్షన్, ఆస్తిహక్కు, జాతీయ మహిళా కమిషన్, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు సాధించుకున్నట్లు గుర్తు చేశారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బచ్చలకూరి మంగమ్మ, కార్యదర్శి జూలకంటి విజయలక్ష్మి, 16 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఎలుగురి జ్యోతి, కార్యదర్శి మేకబోయిన సైదమ్మ, దేశిరెడ్డి జ్యోతి, నాగేశ్వరమ్మ, ఎస్‌కే ఖాజాబి, విమల, లింగమ్మ, వెంకట కోటమ్మ, బక్కమ్మ ఉన్నారు.

అక్టోబర్ 3, 4 తేదీల్లో నృసింహుడి దీక్షలు ప్రారంభం

మఠంపల్లి, సెప్టెంబర్ 22 : మండలంలోని మట్టపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దీక్షలు అక్టోబర్ 3, 4తేదీల్లో ప్రారంభం కానున్నట్లు గురుస్వాములు వెంకటాచార్యులు, అయ్యప్ప ఆదివారం తెలిపారు. మాల ధరించే స్వాములకు ఆలయంలో ప్రతి శుక్రవారం రాత్రి ప్రత్యేక భజన, పూజలు ఉంటాయన్నారు. స్వామి పడిపూజ, మెట్ల పూజలు జరుపుతామని పూర్తి వివరాలకు 9553691587, 9494354641 నంబర్లను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

వేర్లు బయటపడి ప్రమాదకరంగా భారీ వృక్షం

రహదారి వెంట మట్టి కొట్టుకుపోయి ఏర్పడిన భారీ గుంతలు, తేలిన పైపులు

కోతకు గురైన రోడ్డు.. ప్రమాదకరంగా ప్రయాణం

● దారుణంగా కోదాడ- మేళ్లచెర్వు రహదారి ● పట్టించుకోని అధికారులు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 22 : కోదాడ-మేళ్లచెర్వు ప్రధాన రహదారి గుడిబండ రోడ్డు ఫ్లైవర్ సమీపంలో గల రోడ్డు పక్కనున్న మట్టి 22 రోజుల క్రితం వచ్చిన భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో సుమారు 200 మీటర్ల దూరం వరకు గుంతలు పడి మట్టి మొత్తం కుంగి ప్రమాదకరంగా మారింది. భారీ వృక్షాల వేర్లు బయటకు తేలి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. మేళ్లచెర్వు సమీపంలో అనేక సిమెంటు పరిశ్రమలు ఉండటంతో నిత్యం ఈ రహదారిపై వందలాది భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. గట్టిగా గాలి వీచినప్పుడు వేర్లు తేలిన చెట్లు కూలినా, వాహనదారులు ఆదమరిచినా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రయాణికులు అంటున్నారు. వరదలొచ్చి నెల రోజులు కావస్తున్నా అధికారులు తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు పట్టించుకొని రోడ్డు వెంట మట్టి పోయించాలని కోరుతున్నారు.

నారాయణపురం వాసికి ఓయూ డాక్టరేట్

విజయ్‌కుమార్

చిలుకూరు, సెప్టెంబర్ 22 : మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొండా విజయ్‌కుమార్ ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందినట్లు ఆదివారం విలేకరులకు తెలిపారు. తెలుగు శాఖలో తూర్పు మల్లారెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ కవుల పాత్ర అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను యూనివర్శిటీ డాక్టరేట్ పట్టా ఇచ్చినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు కాశయ్య-అంజమ్మ, గ్రామస్తులు, బంధువుల సహకారంతో డాక్టరేట్ పొందినట్లుగా తెలిపారు. విజయ్‌కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి : పుల్లయ్యగౌడ్

మాట్లాడుతున్న గిలకత్తుల పుల్లయ్యగౌడ్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 22 : కళలను కాపాడుతున్న నాటక సమాజ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్యగౌడ్ కోరారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భావి తరాలకు నాటకాలపై ఆసక్తి పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. కళాకారులకు ఇండ్లు, పెన్షన్లు అందించి, జిల్లా కేంద్రంలో కళాకారుల భవనం నిర్మించాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సంగమేశ్వరప్రసాద్, లింగయ్య, సాముల మట్టారెడ్డి, యాదగిరి, రాంబాబు, దాచేపల్లి లక్ష్మి, పాల్గొన్నారు.

వార్షికోత్సవ సమావేశంలో గ్రీన్‌క్లబ్ ట్రస్టు సభ్యులు

గ్రీన్‌క్లబ్ ట్రస్టు సేవలను విస్తరిస్తాం : నరేందర్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 22 : గ్రీన్‌క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని ట్రస్టు సూర్యాపేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్, పీఆర్వో గండూరి కృపాకర్ అన్నారు. స్థానిక బాలాజీ కన్వెన్షన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన గ్రీన్‌క్లబ్ 8వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్టు గౌరవ సలహాదారు, న్యాయవాది శశిధర్, సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, ముప్పారపు నాగేశ్వర్‌రావు, గండూరి ప్రకాశ్, చల్లా లక్ష్మికాంత్, రాచర్ల కమలాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రవణ్, చాడ పాపిరెడ్డి, పబ్బతి వేణు మాదవ్ ఉన్నారు.

క్రీడాకారులకు జెర్సీ అందజేత

క్రీడాకారులకు జెర్సీ అందిస్తున్న యువజన సమైక్య సభ్యులు

తిరుమలగిరి, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీదేవి, హరికిషన్ గ్రామంలోని ఆభ్యుదయ యువజన సమైక్య ఆధ్వర్యంలో 15 మంది క్రీడాకారులకు ఆదివారం జెర్సీ అందించారు. కార్యక్రమంలో రేగుల మహేశ్, దయా యాదవ్, కందుకూరి కాంతయ్య, బోయపల్లి కృష్ణ, రమేశ్, ప్రవీణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణ యజమానుల నూతన కమిటీ

ఫర్టిలైజర్ దుకాణ యజమానుల నూతన కమిటీ సభ్యులు

తుంగతుర్తి, సెప్టెంబర్ 22 : ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ దుకాణ యజమానుల నియోజకవర్గ కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా పూసపెల్లి యాదగిరి, ఉపాధ్యక్షులుగా కల్లెట్లపల్లి శ్రీనివాస్, మహంకాళి సూరయ్య, సూర్యానారాయణ, కార్యదర్శిగా సోమ వెంకన్న, కోశాధికారిగా సామ నాగిరెడ్డి, జాయింట్ సెక్రెటరిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా సంఘం గౌరవాధ్యక్షుడు గుండా ఈశ్వరయ్య వ్యవహరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయాలి : సీపీఎం

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 22 ; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అర్హులందరికీ షరుతుల్లేని రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో చెరుకు సత్యం అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన గ్రామశాఖ 9వ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు పార్టీ సీనియర్ నాయకుడు అనంతుల అంజయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ నూతన కార్యదర్శిగా జనగాం సత్తయ్య, సహాయ కార్యదర్శిగా నర్రా అంజయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ నుంచి సెక్రటరీ బహిష్కరణ

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 22 : ది సూర్యాపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీగా కొనసాగుతున్న గుండు సురేశ్‌ను క్రమశిక్షణ రాహిత్యం కింద అసోసియేషన్ నుంచి బహిష్కరిస్తున్నట్లు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గండు నర్సింహగౌడ్ ప్రకటించారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం సభ్యులందరూ సమావేశమై సురేశ్‌ను బహిష్కరిస్తూ తీర్మానం చేసి ఆమోదించారు. సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి అనంతుల శ్రీనివాస్, వీరస్వామి, అవిరె మల్లేశ్, రాములు, శ్రీను తదితరులు ఉన్నారు.

టీచర్‌కు సన్మానం

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 22 : హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రెస్‌క్లబ్‌లో యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రైవేట్ టీచర్లకు సన్మాన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు ఆరాల రమేశ్‌ను సన్మానించారు. 19 ఏండ్లుగా ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తుండడం వల్ల సన్మానించినట్లు రమేశ్ తెలిపారు.

కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

మునగాల/పాలకవీడు/మద్దిరాల సెప్టెంబర్ 22 : నడిగూడెం, మునగాల,పాలకవీడు, మద్దిరాల మండల కేంద్రాల్లోనీ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న వంట మనుషులు, స్వీపర్, డే వాచ్‌మెన్, స్క్రావెంజర్ పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓలు సలీం షరీఫ్, ఛత్రూనాయక్, రాములు నాయక్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 18 నంచి 45ఏండ్ల లోపు వారు ఏడో తరగతి విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. ఈనెల 23 నుంచి 25 వరకు దరఖాస్తులను ఆయా పాఠశాలల్లో అందజేయాలని వారు సూచించారు.

ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి : లింగారెడ్డి

నూతనకల్, సెప్టెంబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని (పంట బీమా) వెంటనే అమలు చేయాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట బీమా పథకానికి నిబంధనలు విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేతులెత్తేసిందన్నారు. సమావేశంలో నాయకులు వెంకన్న, సైదులు, వెంకట్‌రెడ్డి, వీరమల్లు, చంద్రయ్య, అవిలయ్య, యాదగిరి ఉన్నారు.

ఓటర్ జాబితాపై 219 అభ్యంతరాలు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 22 : మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 168 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటర్ జాబితాలో 219 అభ్యంతరాలు ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. పెంచికల్‌దిన్నలో అత్యధికంగా 82, దిర్శించర్లలో 76, మేడారం 19, జానల్‌దిన్న 16, పుల్గంబండ తండా 7, ఎల్లారం 4 అభ్యంతరాలు రాగా లాల్‌లక్ష్మీపురం, దాచారం, చిల్లేపల్లి, ఫత్తెపురం గ్రామాల్లో ఒక్కో ఫిర్యాదు వచ్చాయి. మిగిలిన గ్రామాల్లో జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదు. ఈనెల 26లోపు సవరించి 28న తుది ఓటర్ జాబితాను విడుదల చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

లేబర్ బోర్డును ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు : శ్రవణ్‌కుమార్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 22 : భవన, ఇతర నిర్మాణ కార్మిక శాఖ ద్వారా ఇచ్చే లేబర్ ఇన్సూరెన్స్‌ను ఇతర కంపెనీలకు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోర్డు స్కీమ్‌లను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తే కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కంపెనీలు వారి స్వలాభాపేక్షతో పనిచేసి చిన్న కారణాలు చూపి ఇన్సూరెన్స్‌ను తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారానే కార్మిక వెల్ఫేర్ స్కీమ్‌ను అమలు చేయాలని కోరారు.

కార్మిక నాయకుడు మృతి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 22 : పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ కార్మిక నాయకుడు కోమూరి అప్పారావు (60)ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. పలువురు నాయకులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనయాడారు. కార్యక్రమంలో మేకల శ్రీనివాస్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వర్‌రావు, ఎస్‌కే లతీఫ్, శివయ్య, రమేశ్, మోసిన్, సతీశ్, జీవీ రాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఎం లక్ష్యం

చిలుకూరు, సెప్టెంబర్ 22 : ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఎం లక్ష్యం అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జె. నరసింహారావు అన్నారు. మండలంలోని ఆచార్యులగూడెం గ్రామంలో ఆదివారం పార్టీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం సీపీఎం నూతన గ్రామశాఖ కార్యదర్శిగా గట్టు లింగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం : బీఆర్ఎస్

రామ్ సైదులు

గరిడేపల్లి, సెప్టెంబర్ 22 : ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్, మంత్రులు హెలికాప్టర్లలో తిరిగేందుకు పోటీ పడుతున్నారు తప్ప అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో అన్నదాతలు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి వరకు వరద బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండి పడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను అడుగడుగున ఎండగడుతామని హెచ్చరించారు.

హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం : బీఆర్ఎస్

నూతనకల్, సెప్టెంబర్ 22 : హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కొద్ది మంది రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ సంబురాలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. సీఎం రేవంత్ ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. ప్రభుత్వ దవాఖానలు సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయని, జీపీలకు నిధులు లేక పారిశుధ్యం పడకేసిందన్నారు. చెత్త ట్రాక్టర్లు మూలకు పడ్డాయని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడంలో ఘోరంగా విఫలమైందని మండి పడ్డారు. ఈ సమావేశంలో నాయకులు చూడి లింగారెడ్డి, బత్తుల సాయిలుగౌడ్, గాడ్చుల లింగరాజు, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, ఉప్పుల వీరుయాదవ్, విజయ్, కనకటి మహేశ్, వెంకన్న, కోత్వాల మహేశ్ ఉన్నారు.

ముత్యాలమ్మ గుడి నిర్మించాలని ఎమ్మెల్యే సామేల్‌కు వినతి

ఎమ్మెల్యే సామేల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కొమ్మాల ఎస్సీ కాలనీ వాసులు

అర్వపల్లి, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని కొమ్మాల ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ గుడి, నూతన కమిటీ హాల్, డైనేజీ నిర్మాణం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కాలనీ వాసులు ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం కలిసి వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కలిసిన వారిలో సూరారపు వెంకటాద్రి, గంగదారి శ్రీనివాస్, సైదులు, అర్జున్, శ్రీను, శ్రీరాములు, పరమేశ్, వెంకన్న ఉన్నారు.

సమావేశమైన అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులు

అండర్ పాస్ నిర్మిస్తే ఆమరణ దీక్ష చేస్తాం

తిరుమలగిరి, సెప్టెంబర్ 22 : మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా అండర్ పాస్ నిర్మిస్తే ఆమరణ దీక్ష చేస్తామని నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం సభ్యులు సమావేశమై మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న పట్టణ చౌరస్తాలో అండర్ పాస్ నిర్మిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, చిరు వ్యాపారులు వీధిన పడుతారన్నారు. ముఖ్యంగా చౌరస్తాలోనే విద్య, వ్యాపార, వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. దీనికి తోడు తిరుమలగిరి పాత గ్రామం నుంచి చౌరస్తాకు అండర్ పాస్ అడ్డు గోడగా మారుతుందన్నారు. అధికారులు పట్టించుకోకుంటే కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నాలు చేపట్టి దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. నేడు చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తామని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీశ్‌కుమార్, మూల రవీందర్‌రెడ్డి, బత్తుల శ్రీను, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, కొండల్‌రెడ్డి, సోమయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందిస్తున్న జర్నలిస్టులు

నూతనకల్, సెప్టెంబర్ 22 : నమస్తే తెలంగాణ దినపత్రిక ఆత్మకూర్(ఎస్) మండల విలేకరి బోయిళ్ల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మండల జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రూ.1.08లక్షలను ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు భూపతి రాములు, జలగం మల్లేశ్, జంగ జానయ్య, మడ్డి మల్లేశ్, దేవరకొండ సుందర్, జెల్లా రాము, మేడి కృష్ణ, జుజ్జురు సైదులు ఉన్నారు.

చిన్నారులకు ఆర్థిక సాయం


చిన్నారుల నాయనమ్మకు ఆర్థికసాయం అందిస్తున్న శ్రీకాంత్‌రాజ్

మునగాల, సెప్టెంబర్ 22 : మండల పరిధి గణపవరం గ్రామంలో తల్లిదండ్రులు లేక ఉన్న ఒక్క సోదరి కూడా ఇటీవల మృతి చెందడంతో చిన్నారులు సాయిభార్గవ్, నందకిషోర్ ఒంటరిగా మిగిలిన విషయం తెలిసిందే. దీంతో తుంగతుర్తికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి-శ్రీకాంత్‌రాజ్ ఆదివారం వారికి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. అదే విధంగా పార్థు చిన్న పిల్లల ఆస్పత్రి డాక్టర్ పార్థసారథి రూ.5వేలు అందించారు. అనంతరం చిన్నారుల సోదరి మహేశ్వరి చిత్రపటానికి నివాళులుర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, చెవిరాల సీతారామయ్య, సుధాకర్‌గౌడ్, సైదులు, వీరయ్య, మణికంఠ, వినోద్, నరేశ్ పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమ బావుటా పీడీఎస్‌యూ : ముత్తవరపు